సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 19 । మే । 2023



పోషకాలు పుష్కలం

పంటల సాగులో సేంద్రియ ఎరువులను విని యోగించడం ద్వారా పోషకాలు పుష్కలంగా లభించి అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచిస్తున్నారు. 8లో ▸



ముగిసిన బ్రహ్మోత్సవాలు

పారిజాతగిరిలో బ్రహ్మోత్సవాల్లో ఆఖరి రోజు గురువారం వైభవంగా జరిగాయి. స్వామిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. 8లో ▸

అనుమానంతోనే చంపేశారు

కలిదిండి మండలం కోరుకల్లు చెందిన బ్రాం దీషాపు సూపర్‌వైజర్ బిరుదుగడ్డ శేఖర్ హత్యకు అనుమానమే ప్రధాన కారణమని భావిస్తున్నారు. బుధవారం రాత్రి నింది తుడు రామ్‌మోహన్ కత్తితో నరకడంతో అతను మరణించాడు. 8లో



న్యూస్‌రీల్

ఈవీఎంల భద్రతకు అనువైన ప్రదేశాల పరిశీలన



ఉండి ఏఎంసీని పరిశీలిస్తున్న జేసీ రామ్‌సుందర్‌రెడ్డి, ఆర్డీఓ దాసి రాజు

ఉండి: వచ్చే ఎన్నికల్లో జిల్లాలో ఉపయోగించే ఈవీఎంలను భద్రపరచేందుకు అనువైన ప్రదే శాలను పరిశీలించే కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్‌సుందర్‌రెడ్డి, ఆర్డీఓ దాసి రాజు ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోడౌన్లను గురువారం సాయం త్రం పరిశీలించారు. గోడౌన్‌లోని రహదా రులు, విద్యుత్ సౌకర్యం, షట్టర్ల భద్రత, అనుకూలమైన గొడౌన్స్ గదులను పరిశీలిం చారు. ఉండి ఏఎంసీలోని మూడు గొడౌన్‌లు అనువుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై నివేదికను ఉన్నతాధికారులకు తెలియ జేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్య క్రమంలో తహసీల్దార్ ఎం.రవీంద్రకుమార్, డీటీ ఎస్‌వీఎస్ నాయుడు, ఆర్‌ఐ కార్తీక్ తదిత రులు పాల్గొన్నారు.

పీజీటీ పోస్టుల కోసం సర్టిఫికెట్ల పరిశీలన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లాలోని హైస్కూల్ ప్లస్‌లో ఉన్న పీజీటీ పోస్టులకు సంబంధించి ప్రస్తుతం స్కూల్ అసి స్టెంట్లుగా పని చేస్తూ పీజీటీ పోస్టు కోసం విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు ఈ నెల 19న సర్టిఫికెట్ల పరిశీలన చేయనున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరులోని సెయింట్ థెరిస్సా బాలికోన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమవుతుం దన్నారు. దీని కోసం విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యా యులు తమ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ క్వాలిఫికేషన సర్టిఫికెట్లు (ఎస్ఎస్‌సీ, ఇంటర్ మీడియట్, డిగ్రీ, బీఈడీ, పీజీ)తో హాజరు కావాలని సూచించారు. సర్టిఫికెట్ పరిశీలనలో అర్హత పొందిన ఉపాధ్యాయులకు ఈ నెల 20వ తేదీన సెయింట్ థెరిస్సా బాలికోన్నత పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.

ఆర్యవైశ్య మహిళా సభ అధ్యక్షురాలిగా జయశ్రీ లక్ష్మి



జయశ్రీ లక్ష్మికి నియామక పత్రం అందచేస్తున్న టంగుటూరి రామకృష్ణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ అనుబంధ ఆర్యవైశ్య మహిళా సభ దక్షిణ భారత మహిళా అధ్యక్షురాలిగా ఏలూరు నగరానికి చెందిన కొరిపల్లి జయశ్రీ లక్ష్మి నియ మితులయ్యారు. ఈ మేరకు గురువారం హైద రాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రపం చ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ ఆమెకు నియామక పత్రం అందచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సేవా రంగంలో ముందుంటారని, ఆర్యవైశ్య మహిళలు సైతం సేవా కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఆం ధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలతో పేదలకు అం దుబాటులో ఉండాలని కోరారు.

ఈఏపీ సెట్‌కు 2,933 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహి స్తున్న ఏపీ ఈఏపీ సెట్ పరీక్షల నాలుగో రోజు గురువారం ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల వ్యాప్తంగా 10 కేంద్రాల్లో మొత్తం 2,933 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర య్యారు. నాలుగో రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని సంబంధిత అధి కారులు తెలిపారు. ఏలూరు జిల్లాలో సిద్ధార్థ క్వెస్ట్ సెంటర్‌లో జరిగిన పరీక్షల్లో ఉదయం 180 మందికి 174 మంది హాజరు కాగా , మధ్యాహ్నం 180 మందికి 177 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఏలూరు ఇం జనీరింగ్ కళాశాలలో ఉదయం 132 మందికి 129 మంది, మధ్యాహ్నం పరీక్షకు 132 మం దికి 129 మంది హాజరయ్యారు. సీఆర్‌ఆర్ ఇం జనీరింగ్ కళాశాలలో ఉదయం 150 మందికి 141 మంది, మధ్యాహ్నం 150 మందికి 146 మంది హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 1,052 మందికి 1,012 మంది హాజరు కాగా 40 మం ది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 1,052 మం దికి 1,025 మంది హాజరు కాగా 27 మంది గైర్హాజరయ్యారు.

వలంటీర్లకు సత్కారం

- నేడు విజయవాడలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18,696 మందికి పురస్కారాలు





ఏలూరు(మెట్రో): ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించేందుకు వారధులుగా ఉన్న వలంటీర్లను ప్రభుత్వం ప్రతి ఏటా సత్కరిస్తోంది. అవినీతి రహిత పరిపాలన అం దించడంలో భాగంగా దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సేవలు చేస్తూ అన్ని విధాలుగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవే యడంలో వలంటీర్లు కీలక భూమిక పోషిస్తున్నారు. వారి విశేష సేవలు గుర్తించిన ప్రభుత్వం సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అనే కేటగిరీలుగా విభజించి వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంది.

పనితీరు ఆధారంగా మూడు కేటగిరీలు

ప్రతి ఏడాది సేవలు అందిస్తున్న వలంటీర్లను సత్క రిస్తూ వారికి సైతం సమాజంలో గౌరవం అందిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మూడు కేటగిరీ లుగా విభజించి నగదు ప్రోత్సాహంతో పాటు, సరి ఫికెట్లు, పతకాలు అందిస్తూ వలంటీర్లను ప్రోత్సహి స్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సేవా మిత్రలుగా ఎంపిక చేసిన వలంటీర్లకు రూ.10 వేలు, సేవా రత్నగా ఎంపిక చేసిన వారికి రూ. 20 వేలు, సేవా వజ్రగా ఎంపిక చేసిన వారికి రూ. 30 వేల చొప్పున అందించేందుకు చర్యలు తీసుకున్నారు. వలంటీర్లు ప్రతీ నెలా 1న పెన్షన్ల పంపిణీ, సంక్షేమ పథకాలు అందించడం, సేవలు అందించే విధానంలో సర్వేలు పూర్తిచేయడం, ఇలా వలంటీర్లు చురుగ్గా వ్యవహ రిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఉగాది పం డుగను పురస్కరించుకుని ఈ సత్కారాలు చేయాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాలు వల్ల ఆలస్యం కావ డంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లిలో ప్రారంభించనున్నారు. ప్రతి జిల్లా వ్యాప్తంగా నేడు సత్కారాలు అందించేం దుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో వలంటీర్ల సేవల ఆధారంగా కేటగిరీల వారీగా పేర్లు సైతం సిద్ధం చేశారు.

ఏలూరు జిల్లాలో 10,163 మందికి సత్కారం

ఏలూరు జిల్లా వ్యాప్తంగా సేవా మిత్రలుగా 9,957 మందిని ఎంపిక చేయగా, సేవా రత్నకు 169 మందిని, సేవా వజ్రకు 37మందిని మొత్తం 10,163 మందిని ఎంపిక చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో పరిశీలిస్తే సేవా మిత్ర 8,370 మందికి, సేవా రత్న 128 మందికి, సేవా వజ్ర 35మందికి, మొత్తం 8,533 మందికి సత్కారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 18,696 మందిని సత్కరించేందుకు జిల్లా అధికా రులు ఏర్పాట్లు చేశారు.

మూడు విభాగాల్లో సత్కారాలు



వలంటీర్లకు సంబంధించి మూడు విభాగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించాం. ప్రతిఫలం ఆశించ కుండా, ప్రజా సేవే శిరోధార్యంగా భావించిన వలంటీ ర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర కేటగిరీల వారీగా విభజించి వారిని సత్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 10,163 మందికి ఈ సత్కారాలు అందించనున్నాం

– వె.ప్రసన్న వెంకటేష్, కలెక్టర్, ఏలూరు జిల్లా

సేవలకు సన్మానం



ప్రజలకు , ప్రభుత్వానికి వారధులుగా వ్యవహరిస్తున్న వలంటీర్ల సేవలకు సత్కారం అందించేందుకు చర్యలు తీసుకున్నాం. మూడు కేటగిరీలుగా వలంటీర్ల సేవలను గుర్తించి, వారికి రూ.10, రూ.20, రూ.30 వేలుగా అం దిస్తూ ప్రశంసాపత్రాలు, పతకాలు అందించనున్నాం. పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 8,533 మందిని సత్కరిస్తాం.

– పి.ప్రశాంతి, కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా

తమ్మిలేరుపై చెక్ డ్యామ్ కం బ్రిడ్జ్



బలివే వద్ద తమ్మిలేరులో బ్రిడ్జి నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారుల బృందం

ముసునూరు: ప్రసిద్ధ శైవ క్షేత్రం బలివే వద్ద తమ్మిలే రుపై నిర్మించ తలపెట్టిన వంతెన కం చెక్ డ్యామ్ నిర్మాణానికి నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు భూములు పరిశీలన చేశారు. రూ.18.33 కోట్ల జలవనరుల శాఖ నిధులతో నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ కం డబుల్ లేన్ బ్రిడ్జికి మార్చి 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దెందులూ రులో వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ నేప థ్యంలో బలివే వంతెన నిర్మాణానికి గురువారం తొలి అడుగులు పడ్డాయి. మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇం జనీరు కడియాల రవి నేతృత్వంలో బృందం వం తెన నిర్మాణానికి నిర్మాణ నమూనా (డ్రాయింగ్) పూర్తి చేసి స్థల పరిశీలన చేశారు. ఇప్పటికే వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుండగా, సాంకేతిక పరిస్థితులను పరిశీలించేం దుకు జలవనరుల శాఖ ఉన్నతాధికారుల రాకతో బ్రిడ్జి పనులు ఊపందుకుంటున్నట్లు భావిస్తు న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రావు ప్రవీణ సుధా కర్, డీసీఈ వెంకటరమణ, ఏలూరు సర్కిల్ ఎస్.ఈ కె.శ్రీనివాసరావు, డీఈఈ దేవప్రకాష్, డీఈ విఎస్ ఆర్ ఆంజనేయులు, బి.శ్రీనివాస్, తమ్మిలేరు ఏఈఈ ప్రిసిల్లా, స్థానికులు పాల్గొన్నారు.

• 86 చక్రాల బండి



86 చక్రాలు కలిగిన భారీ వాహనం ఇది.. దానికి ముందూ వెనుక ట్రాఫిక్‌ను సరిచేసుకుంటూ మరో రెండు వాహనాలు అనుసరిస్తాయి. తణుకు జాతీయ రహదారిపై గురువారం కనిపించిన ఈ భారీ వాహనాన్ని అందరూ ఆసక్తిగా తిలకించారు. తమిళనాడు నుంచి ఒడిశాకు భారీ పరికరాన్ని తీసికెళ్తున్న ఈ వాహనాన్ని 86 చక్రాలతో డిజైన్ చేశారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ అడ్డువచ్చిన తీగలను తొలగిస్తూ ఈ వాహనానికి లైన్ క్లియర్ చేశారు. - తణుకు

ఇళ్ల స్థలాలపై చంద్రబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు

పెనుగొండ: అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సొం తింటి కల నెరవేర్చడానికి ఎకరం భూమి కూడా సేక రించని చంద్రబాబు, నేడు పేదల ఇళ్ల స్థలాలపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి, వైఎ స్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరకువాడ శ్రీరంగనా థరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో ఆచంటకు చెందిన 118 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పేదల సొంతింటి కలపై నీళ్లు జల్లిన చంద్రబాబు ఇపుడు అధికారం కోసం అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, డాక్టర్ వైఎస్సార్ కాలంలో సేకరిం చిన భూముల్లోనే రెండు మూడు సార్లు పట్టాలు మార్పు చేస్తూ ఎన్నికల రాజకీయం చేసే చంద్ర బాబు నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. టిడ్కో ఇళ్లలో కేవలం 450 చదరపు అడుగుల ప్లాట్‌తో లబ్ధిదారుడికు కనీసం సెంటు భూమి కూడా రాదన్న సంగతి చంద్రబాబుకు గుర్తు లేదా అన్ని ప్రశ్నించారు. ఆర్5 జోన్‌లో పేదల ఇళ్లపై సుప్రీం తీర్పు చంద్రబాబుకు చెంపదెబ్బలాంటిదేన న్నారు. వారికి భూములు ఇవ్వకుండా కోర్టులకు వెళ్లి ఆటంకాలు కల్పించారన్నారు. రాష్ట్రంలో ఇళ్ల స్థలాల పంపిణీ నిరంతరాయంగా జరుగుతుందన్నారు.



తూర్పుపాలెంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

కార్యక్రమంలో ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెం కటేశ్వరరావు, ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, దేవస్థానాల చైర్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

మానవత జిల్లా డైరీ అవిష్కరణ

మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా డైరీని తూర్పుపా లెంలో చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత, కవి శ్రేష్ఠ బిరుదు పొందిన మానవత అధ్య క్షుడు డాక్టర్ బాలచందర్ సాదేను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో పెనుమంట్ర జడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కర్ రెడ్డి, పెనుగొండ మండల శాఖ రీజనల్ చైర్మన్ కర్రి నరేందర్ రెడ్డి, పెనుమంట్ర మండల శాఖ అధ్య క్షుడు చిర్ల శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస మురళీ కృష్ణ, కార్యదర్శి బాణాల శ్రీనివాసు, కొత్త సత్యనారాయణ మూర్తి, పెనుగొండ, పెనుమంట్ర మండలాలకు చెం దిన మానవత సభ్యులు పాల్గొన్నారు.

వేసవిలో టైర్లతో జాగ్రత్త!

ఎండా కాలం.. పసిగట్టకపోతే ప్రమాదం

తణుకు: వేసవిలో వాహనాల టైర్ల విషయంలో జాగ్ర త్తగా ఉండాలని రవాణా శాఖ అధికారులు హెచ్చరి స్తున్నారు. టైర్లు నాణ్యంగా ఉండకపోతే ఎండవేడి మికి టైర్లు పగిలిపోయి అవకాశాలు ఉన్నాయి. వేసవి సెలవుల్లో తరచూ దూర ప్రాంతాలకు వెళ్తుంటాం. వాహనాల టైర్ల నాణ్యత సరిగా లేకపోతే ప్రమా దాన్ని కొనితెచ్చుకున్నట్లే..ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్లపై నిత్యం వేలాది వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి. జాతీయ రహదారులపై వాహనాలు వేగంగా వెళ్తుండడం.. టైర్లు పేలిపోతుం డటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా దేవరపల్లి మండలం యర్నగూడెం జాతీయ రహదా రిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో టైరు పేలి ముగ్గురు మృత్యువాత పడ్డారు. వేగంగా వెళ్తున్న కారు టైరు పేలడంతో అదుపు తప్పి మరో రెండు వాహనాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణి స్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.




ఇటీవల కారు టైరు పేలి జరిగిన ప్రమాదం(ఫైల్)

పర్యవేక్షణ లేకపోవడంతోనే..

ప్రస్తుతం 40 డిగ్రీలు పైగా ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. ఈ సమయంలో రోడ్లపై ఎండ మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ద్విచక్రవా హనాలు, కార్లు, బస్సుల్లో అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. ముఖ్యంగా ఇంజిన్ పర్యవేక్షణ లేక పోవడంతో ఒక్కోసారి మంటలు చెలరేగే ప్రమాదం ఉంటుంది. మరోవైపు కాలపరిమితి ముగిసిన టైర్లు వినియోగించడంతో ఒక్కసారిగా పేలిపోవడం తద్వారా పెను ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. కంపెనీలను బట్టి 30 నుంచి 60 వేల కిలో మీటర్ల వరకు టైర్లు పని చేస్తుంటాయి. కొందరు వాటి సామర్థ్య కాలం ముగిసినా ప్రయాణిస్తుండ టంతో గుంతల్లో దిగినా... స్పీడ్‌బ్రేకర్ దాటినా పేలు తుంటాయి. మరికొందరు వాహనాలను నెలలు, ఏళ్లతరబడి వినియోగించకుండా ఉంచేస్తుండటంతో చక్రాలు గట్టిపడతాయి. ఆ సమయంలో ఎండలో వెళ్తే ఒత్తిడి తగిలి పగిలే ప్రమాదం ఉంటుంది. వాహ నాల బ్రేక్‌లు, బ్రేక్ షూస్ సరిగా పని చేయకపో యినా టైర్లతో పాటు వాటి చుట్టూ ఏర్పాటు చేసిన డిస్క్‌లు వేడికి పగులుతుంటాయి. సుదూర ప్రాం తాలకు వెళ్లే వారు కచ్చితంగా టైర్ల నాణ్యత చూసు కోవడంతోపాటు బ్రేక్ ఆయిల్, ఇంజిన్ ఆయిల్, వాటర్, కూలెంట్ ఆయిల్ వంటివి పరిశీలించుకోవా లి. అవసరమైతే మెకానిక్‌కు చూపించి లోటుపాట్లు పరిశీలించుకుని సుదూర ప్రాంతాలకు బయల్దేరాలి.

ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి



వాహనాల నిర్వహణ విషయంలో యజమానులు అవగాహన కలిగి ఉండాలి. ముఖ్యంగా టైర్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. వీల్ అలైన్‌మెంట్‌తో పాటు ఇంజిన్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలి. టైర్ల సామర్థ్యాన్ని బట్టి వాహన వేగాన్ని నిర్దేశించుకోవాలి. దూర ప్రయాణాలు చేసే ముందు ఒక సారి మెకానిక్‌కు చూపించి అన్ని విభాగాలు తనిఖీ చేయిం చుకోవడం ఉత్తమం.

– శేషం శ్రీహరి, కార్ మెకానిక్, తణుకు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- వేసవికాలంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయాల్లో వాహనాల్లో ప్రయాణించకూడదు. సుదూర ప్రయాణాలు రాత్రి వేళల్లో చేయడం మంచిది.
  వాహనాల టైర్లలో గాలి కీలకం కావడంతో నిం పేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి 15–20 రోజులకోసారి పరిశీలించాలి.
- నైట్రోజన్ గాలిని నింపితే టైర్ల సామర్థ్యం, వాడుక కాలం పెరుగుతుంది. ముందు భాగంలో 30 శాతం, వెనుక చక్రాలకు 35 నుంచి 40 శాతం గాలి నింపాలి. వర్షాకాలం, ఎండాకాలంలో వాహనాల్లో గాలి తగ్గుతుంటుంది. అలాంటప్పుడు వెంటనే స్పం దించి గాలి నింపుకోవాలి. వాహనం నడిపే టప్పుడు అసౌకర్యంగా ఉంటే వెంటనే మెకాని క్‌ను సంప్రదించాలి.
- టైర్లు అరిగిపోతే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా కొత్తవి మార్చుకోవాలి. అరిగిపోయిన టైర్ల కార ణంగా వేసవిలో పేలిపోయే ప్రమాదం ఉంది.
- ఎక్కువ దూరం ప్రయాణించే సమయంలో మధ్యమధ్యలో చల్లటి ప్రదేశంలో కాసేపు ఆగి వెళ్లాలి. వాహనాన్ని ఎక్కువ సమయం ఎండలో నిలపకూడదు.

ప్రైవేట్ స్కూళ్లు ఆడిట్ రిపోర్ట్ సమర్పించాలి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సూర్యతేజ

నరసాపురం: ప్రైవేట్ విద్యా సంస్థలు వార్షిక ఆడిట్ రిపో ర్టును పక్కాగా సమర్పిం చాలని నరసాపురం సబ్‌క లెక్టర్ ఎం.సూర్యతేజ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. గురువారం సబ్‌కలెక్టర్ తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వార్షిక ఆడిట్ రిపోర్ట్, ప్రైవేట్ విద్యాసంస్థలు పాటించాల్సిన నియమాలపై వివరించారు. ప్రైవేట్ పాఠశాలల ఆదాయవనరులు, వివరాలు కచ్చితంగా తెలియజేయాలని చెప్పారు. పాఠశాలల ఆదాయ వనరుల్లో 50 శాతం నిధులు సంబంధిత పాఠశాల నిర్వహణకు, 15 శాతం సంస్థ సిబ్బందికి, 15 శాతం మెయింటెనెన్స్‌కు ఖర్చు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఎంతమేర ఫీజులు వసూలు చేస్తున్నారో ఆడిట్ చేయించి, పూర్తిస్థాయి నివేదికను మండల విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని పేర్కొన్నారు.

పేదలకు 25 శాతం సీట్లు ఇవ్వాలి

ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో 100 సీట్లు ఉం టే వాటిలో 25 సీట్లు ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా పేదలకు కేటాయించాలని సబ్‌కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వమే ఆ సీట్లలో విద్యార్థులను చేర్పి స్తుందని చెప్పారు. నరసాపురం డివిజన్‌లో ఈ తరహా సీట్లు 1,111 ఉన్నాయని గుర్తించి ఇప్పటికే 829 మంది విద్యార్థులతో అప్‌లై చేయించామని చెప్పారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు.

వేరే ఖాతాలోకి పొదుపు నగదు బదిలీ

లక్కవరం యూనియన్ బ్యాంకులో ఘటన

జంగారెడ్డిగూడెం రూరల్: పొదుపు ఖాతాలో నగదు వేరొకరి ఖాతాలోకి బదిలీ కావడంపై జంగారెడ్డి గూడెం మండలం లక్కవరం యూనియన్ బ్యాం కులో అధికారులు విచారణ చేపట్టారు. కామవరపు కోట మండలం రావికంపాడుకు చెందిన శ్రీరామ్ స్వయం సహాయక సంఘం మహిళల పొదుపు ఖాతా నుంచి వేరొక వ్యక్తి ఖాతాలోకి రూ.2.72 లక్షలు జమయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన సం ఘ సభ్యులు విషయాన్ని బ్యాంక్ అధికారులు దృ ష్టికి తీసుకెళ్లారు. నగదు బదిలీ విషయమై బ్యాంకు అధికారులు మహిళలకు మధ్య వాగ్వాదం జరిగిం ది. సీనియర్ బ్యాంకు మేనేజర్ భాస్కరరావు లక్క వరం బ్యాంకులో విచారణ చేపట్టారు. నగదు ఏవి ధంగా బదిలీ అయ్యిందనే విషయమై ఆరా తీశారు. అనంతరం నగదు బదిలీ జరిగిన వ్యక్తి ఖాతా వివరాలను సేకరించారు. తెలంగాణ రాష్ట్రం నిజా మాబాద్ జిల్లా బోధన్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి



లక్కవరంలో బ్యాంకులో మహిళలు, బ్యాంకు అధికారుల మధ్య వాగ్వాదం

ఖాతాకు మహిళల పొదుపు నగదు జమ అయినట్లు గుర్తించారు. దీంతో స్థానిక అధికారులు అక్కడి బ్యాంకు అధికారులను సంప్రదించి విషయాన్ని తెలి పారు. నగదు బదిలీ అయిన వ్యక్తి ఫోన్ నెంబర్‌కు మహిళల పొదుపు ఖాతాకు లింక్ అవడంతోనే నగదు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. నగదు జమైన వారితో మాట్లాడి తిరిగి ఆ నగదును మహిళల పొదుపు ఖాతాలో జమ చేసినట్లు భాస్క రరావు తెలిపారు.

వరకట్న వేధింపులపై కేసు

ఉండి: తన భర్త, అత్తమామలు, ఆడపడుచు అద నపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ గురువారం ఓ మహిళ ఉండి పోలీసులను ఆశ్రయించింది. పాం దువ్వ గ్రామానికి చెందిన శీలం ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.గంగాధరరావు తెలిపారు.

క్లుప్తంగా

పారిజాతగిరిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు



శ్రీపుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరిలో బ్రహ్మోత్సవాల్లో ఆఖరి రోజు గురువారం వైభవంగా జరిగాయి. ఉదయం ఆరాధన, తోమాలసేవ, తీర్థప్రసాద గోష్ఠి తదితర పూజలు, నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీస్వామివారి ధృవమూర్తికి పంచామృత అభిషేకం, నవకలశ స్నపనం జరిపారు. ఉభయదారులుగా కంది బాలకృష్ణారెడ్డి, సీతామహాలక్ష్మి దంపతులు, చిన్ని బాలభాస్కర్, ఆదిలక్ష్మి దంపతులు, రామకృష్ణ, సుబ్బలక్ష్మి దంపతులు వ్యవహరించగా, ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, వేద పండితులు ఆశీస్సులతో వారిని సన్మానించారు. సాయంత్రం ద్వాదశారాధన, ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీపుష్పయాగం, 12 రకాల అర్చన, 12 రకాల ప్రసాదాలతో నివేదన చేశారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటీ సభ్యులు పి.జగపతిరాజు, కె.శ్రీహరి రావు, రెడ్డి రంగ ప్రసాద్, దండు ధనరాజు, వాసవి శాయి నగేష్, బురుగుమిల్లి రవీంద్రర్, ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో పోషకాలు పుష్కలం

పంటల సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం మెరుగుపడటమే కాక పోషకాలు పుష్కలంగా లభించి అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంది. మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పంటకు పుష్కలంగా పోషకాలు అందేలా రైతులు పచ్చిరొట్ట పైరు సాగు చేపట్టాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

- రసాయన ఎరువుల అధిక వాడకంతో చౌడు సమస్య
- పచ్చిరొట్ట కలియదున్నడంతో భూసారం మెరుగు
- ఖరీఫ్ సీజన్‌లో ముందుగా సాగుతో సత్ఫలితాలు

పాడి-పంట



పచ్చిరొట్ట పైరుల్లో ముఖ్యమైన జీలుగ పైరు

నూజివీడు: మొక్కలకు అవసరమైన పోషకాలను భూమి నుంచి గ్రహిస్తాయనే విషయం తెలిసిందే. అయితే భూమిలో పోషకాల లోపం ఉంటే వాటి భర్తీకి రైతులు రసాయన ఎరువులను అవసరానికి మించి వాడటం వల్ల పెట్టుబడులు విపరీతంగా పెరిగి నష్టాల పాలవుతున్నారు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు పంటలకు కొన్ని పోషకాలను అధికంగా ఇవ్వడం, మరికొన్ని పోషకాలు తక్కువగా ఇవ్వడం వల్ల సమతుల్యత లేక పోషకాల లోపం వల్ల దిగుబడులపై ప్రభావం చూపుతుంది. అలాగే పోషకాలను రసాయన ఎరువుల రూపంలో అవసరానికి మంచి వాడటంతో భూభౌతిక లక్షణాలు కోల్పోయి భూములు సాగుకు పనికిరాకుండా పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో భూములను ఎక్కువ కాలం సాగుకు పనికివచ్చేలా ఉండాలంటే రైతులు రసాయన ఎరువులను తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని నూజివీడు వ్యవసాయాధికారిణి జొన్నలగడ్డ భవాని రైతులకు సూచిస్తున్నారు.

రసాయన ఎరువుల వాడకంతో నష్టాలు

నేలలోని పోషకాల సమతుల్యత దెబ్బతినడమే కాకుండా నేల ఉత్పాదకశక్తిని కోల్పోతుంది. రసాయన ఎరువులను విచక్షణారహితంగా వాడటం వల్ల నేలలో కాలుష్యం పెరిగి సహజత్వం దెబ్బతింటుంది. చౌడు సమస్య ఏర్పడటంతో పాటు సూక్ష్మపోషక లోపాలు నెలకొంటాయి. దీంతో చీడపీడలు పంటలను ఎక్కువగా ఆశిస్తాయి. చివరకు మొక్కలు బలహీనంగా మారి దిగుబడి తగ్గిపోతుంది.

పచ్చిరొట్ట పూత దశలో భూమిలో కలియదున్నాలి

పచ్చిరొట్ట విత్తనాలను పొలంలో చల్లుకుని పంట పూత దశలలో భూమిలోనే కలియదున్నాలి. ఇలా చేయడం వల్ల 30 నుంచి 35 శాతం వరకు నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు. ఖరీఫ్ పంటకు ముందు వర్షాకాలంలో పచ్చిరొట్ట ఎరువులను సాగుచేసుకోవాలి. జీలుగ, జనుము, అలసంద, పిల్లిపెసర, పెసర తదితర పచ్చిరొట్ట ఎరువులు బాగా ఉపయోగపడతాయి. వ్యవసాయశాఖ రాయితీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందిస్తోంది. వీటిని ఖరీఫ్ సాగుకు కొద్దిరోజుల ముందే చిరుజల్లులు పడే సమయంలో పొలాల్లో చల్లుకోవాలి. జనుము, పిల్లిపెసరను పశువులకు మేపవచ్చు. ఆ తరువాత భూమిలో కలిపి దున్నుకోవాలి. జీలుగ అయితే పశువులు మేయవు కాబట్టి పూత దశ ముందు వరకు నేలలో కలిపి దున్నాలి. వరి నాట్లు వేయడానికి కనీసం 20 రోజులు ముందే నేలలో కలిపి దున్నినట్లయితే నాట్లు వేసే సమయానికి భూమిలో కుళ్లి సేంద్రియ ఎరువుగా మారి పంటకు ఉపయోగపడుతుంది.

సేంద్రియ ఎరువుతో లాభాలు

నేలలో నీటిని పట్టి ఉంచే గుణం పెరుగుతుంది. భూసారం పెరగడంతోపాటు వివిధ పోషకాల మార్పిడి చెందే శక్తి నెలలో పెరుగుతుంది. మొక్కలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది సుస్థిర దిగుబడులు సాధించడానికి ఉపయోగపడతాయి. నేలలో కాలుష్యం తగ్గుతుంది. జీలుగను భూమిలో కలిపి దున్నడం వల్ల చౌడుశాతం కూడా తగ్గుతుంది. భూమిలో సత్తువ పెరగడమే కాకుండా పంట సాగు కూడా ఆశాజనకంగా ఉంటుంది. ప్రతి రైతు పచ్చిరొట్ట పైర్లను సాగుచేసి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకున్నట్లయితే సాగులో పెట్టుబడులు తగ్గడమే కాక నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

అందుబాటులో విత్తనాలు



పచ్చిరొట్ట విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై విత్తనాలను అందజేస్తోంది. పచ్చిరొట్ట పైరును సాగు చేసి భూమిలో దున్నేయడం వల్ల పోషకాలు పెరిగి సారవంతంగా మారుతుంది. చీడపీడలను తట్టుకునే శక్తికూడా పంటలకు పెరుగుతుంది. ప్రతి రైతు పచ్చిరొట్ట సాగుకు ముందుకు రావాలి.

– జీ విద్యాసాగర్, ఏడిఏ, నూజివీడు

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

మండవల్లి: ప్యాసింజర్ రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారి పడటంతో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం భీమవరానికి చెందిన ప్రిన్స్ దేవానందం (17) విజయవాడలో పరీక్షలు రాసేందుకు వెళ్లి అనంతరం ఇంటికి వెళ్లేందుకు గురువారం ప్యాసింజర్ రైలు ఎక్కాడు. సాయంత్రం 4.30 గంటల సమయంలో పుట్లచెరువు రైల్వేస్టేషన్ వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడటంతో ఘటనా స్థలంలో మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వడదెబ్బకు గురై వ్యక్తి మృతి



వ్యక్తి మృతదేహం

మొగల్తూరు: వడదెబ్బకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై ఎం.వీరబాబు గురువారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొత్తోట గ్రామంలో ఈనెల 16న గుర్తుతెలియని వ్యక్తి వడదెబ్బకు గురై అపస్మారక స్థితిలో రోడ్డుపక్కన పడి ఉన్నాడు. స్థానికులు గమనించి నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉండవచ్చని, వివరాలు తెలిసిన వారు 94407 96619 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మైసూరు వర్సిటీ నుంచి కవి రంగరాజుకు ఆహ్వానం

ఉండి: కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లోని సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ నెల 19, 20వ తేదీల్లో తెలుగు భాషపై నిర్వహించే జాతీయ సెమినార్‌కు హాజరవుతున్నట్లు కవి, రచయిత గాదిరాజు రంగరాజు చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ తొలిరోజు నిర్వహణ కార్యక్రమంలో పాలుపంచుకుని రెండో రోజు పత్రసమర్పణ చేస్తానన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు, యూనివర్సిటీ డీన్ ఆచార్య మొగరాల రామనాథం ఆహ్వానం మేరకు తాను ఈ సెమినార్‌కు హాజరవుతున్నట్లు తెలిపారు. తనకు ఇంతటి గౌరవం ఇచ్చి ఆహ్వానించిన నిర్వాహకులకు రంగరాజు ధన్యవాదాలు తెలిపారు.

కారులో నుంచి మంటలు



కారులో మంటలను అదుపు చేస్తున్న స్థానికులు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో ప్రయాణిస్తున్న ఓ కారులో నుంచి మంటలు చెలరేగడంతో అందులో ప్రయాణిస్తున్న వారు కారు నుంచి దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని దేశాలమ్మ ఆలయం సమీపంలో గురువారం ఉదయం 11.30 గంటల సమయంలో పాలకొల్లు లాకు సెంటర్ వైపు వెళుతున్న టాటా ఇండికా కారు డ్రైవర్ సీటు కింద నుంచి పొగ రావడంతో కారు వెనకాలు వస్తున్న వాహనదారులు డ్రైవర్‌కు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, మరో వ్యక్తి వెంటనే కారు ఆపి కిందకు దిగారు. అప్పటికే మంటలు చెలరేగడంతో త్రుటిలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడటంతో వారిద్దరూ ఊపిరిపీల్చుకున్నారు. స్థానికుల సాయంతో కారులో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. డ్రైవర్ సీటు కింద ఉన్న బ్యాటరీ నుంచి ముందుగా పొగ అనంతరం మంటలు వచ్చినట్లు గుర్తించారు.

అనుమానంతోనే చంపేశారు

- శేఖర్ హత్య ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు
- నిందితుల్లో కానిస్టేబుల్.. డీఎస్పీ విచారణ
- ఘటనపై ఆందోళనకు దిగిన మృతుడి బంధువులు
- ఎమ్మెల్యే డీఎన్నార్ హామీతో బాధితుల ఆందోళన విరమణ

కైకలూరు (కలిదిండి): బ్రాందీషాపు సూపర్‌వైజర్ బిరుదుగడ్డ శేఖర్ (24) దారుణ హత్యకు అనుమానమే ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కలిదిండి మండలం కోరుకొల్లుకు చెందిన శేఖర్ ఇదే మండలం తాడినాడ ప్రభుత్వ బ్రాందీ షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తోన్నాడు. బుధవారం రాత్రి పోతుమర్రు శివారు గొల్లగూడెంకు చెందిన కట్టా రామ్ మోహన్(అలియాస్ రాము) గీత కత్తితో మెడపై నరకడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడు దళితవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో వందలాది మంది పోలీసు స్టేషన్ వద్ద అర్ధరాత్రి ఆందోళనకు దిగడం తెలిసిందే. ఈ ఆందోళన గురువారం ఉదయం వరకు కొనసాగింది. హత్య చేసిన వారిని అరెస్టు చేసేవరకు మృతదేహాన్ని తరలించేది లేదని మృతుడు బంధువులు భీష్మించారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఆయన కుమారుడు వినయ్ వెళ్ళి ప్రభుత్వం నుంచి పూర్తి న్యాయం చేసి, దోషులకు శిక్ష పడేటట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని ఏలూరు తరలించారు. ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాస్, కైకలూరు సీఐ వైవీవీఎల్ నాయుడు విచారణ చేపట్టారు.

ఇదే కారణమా?

బ్రాందీ దుకాణంలో నగదును కోరుకొల్లు బ్యాంకులో జమా చేయడానికి నా కుమారుడు శేఖర్ వెళుతుండగా మార్గమధ్యలో అతనిని కట్టా రాము భార్య ప్రభావతి లిఫ్ట్ అడిగి వెళ్లిందని మృతుడు తండ్రి ఏలియ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది గమనించిన రాము దళితుడి బండిపై భార్య వెళ్ళడాన్ని జీర్ణించుకోలేక తన కుమారుడిపై కక్ష పెంచుకున్నాడన్నారు. ఈ విషయాన్ని కలిదిండి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కట్టా గోవర్ధన్‌కు చెప్పి ఫొటో, ఫోన్ నంబర్ తీసుకున్నాడన్నారు. పథకం ప్రకారం దుకాణం వద్ద శేఖర్ అంటే నీవేనా అని అడిగి తన కుమారుడిని రాము హత్య చేశారన్నారు. రాముతో పాటు సోదరుడు శ్రీహరి, అన్నకుమారుడు కట్టా కిషోర్, కానిస్టేబుల్ గోవర్ధన్, బ్రాందీషాపు సెల్స్‌మెన్ శ్యామ్ పాత్ర ఉందని ఫిర్యాదు చేయడంతో కలిదిండి ఎస్సై మణికుమార్ హత్య, ఎస్సీ, ఎస్టీ కేసు కేసు నమోదు చేశారు.



తాడినాడలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

హత్యాసంస్కృతి మంచిది కాదు

ప్రశాంతమైన నియోజకవర్గంలో హత్య సంస్కృతి మంచిది కాదని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) హితవు పలికారు. కలిదిండి ఎంపీపీతో చందన ఉమామహేశ్వరరావుతో కలసి మృతుని బంధువులను ఓదార్చారు. అనంతరం స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతితో కేసు విషయమై చర్చించానన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని, కానిస్టేబుల్ పాత్ర నిర్ధారణ అయితే అతనిపై చర్యలు తీసుకోవాలని చెప్పానన్నారు. మృతుని కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. పోస్టుమార్టం తర్వాత గ్రామంలో మృతుడు శేఖర్ అంత్యక్రియలలో ఎమ్మెల్యే హాజరయ్యారు.

దళితులపై దాడులను సహించేది లేదు

- శేఖర్ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు బసవరాజు

ఏలూరు టౌన్: కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన బ్రాందీ షాపు సూపర్‌వైజర్ బిరుదుగడ్డ శేఖర్ (23) దారుణ హత్య కేసులో నేరస్తులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామనీ, బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కట్టిపోగు బసవరాజు చెప్పారు. పాత కక్షల నేపథ్యంలో కట్టా రాము, కలిదిండి పోలీస్‌స్టేషన్ రైటర్ గోవర్ధన్, రాము తమ్ముడు, కుమారుడు కలిసి తాడినాడ బ్రాందీషాపు బయట ఫోన్ మాట్లాడుతున్న శేఖర్‌ను రంపపు బ్లేడ్‌తో అతి కిరాతకంగా హత్య చేశారని మృతుని బంధువులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు బసవరాజు విజయవాడ నుంచి నేరుగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువారం మధ్యాహ్నం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుని బంధువుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ మార్చురీలోని శేఖర్ మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ చట్టం మేరకు నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామన్నారు. మృతుని కుటుంబానికి పొలం, ఇంటి స్థలం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. దళితులపై దాడులను సహించేదిలేదని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.



ఏలూరులో శేఖర్ బంధువుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న బసవరాజు

హోరాహోరీగా బాస్కెట్‌బాల్ పోటీలు



ఉల్లంపర్రులో బాస్కెట్‌బాల్ పోటీలో తలపడుతున్న జట్లు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణంలో విలీనమైన ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న కవురు శ్రీనివాస్ కప్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు గురువారం హోరాహోరీగా సాగాయి. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతున్న ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. బి గ్రూప్‌లోని కర్నూలు బాలుర జట్టు పశ్చిమగోదావరి జట్టును 44/43 స్వల్ప తేడాతో ఓడించింది. అలాగే బి గ్రూప్‌లోని గుంటూరు బాలికల జట్టు, కర్నూలు జట్టును 28/9 తేడాతో ఓడించింది. ఎ గ్రూప్‌లోని అనంతపురం బాలికల జట్టు విశాఖపట్టణం జట్టును 26/6 తేడా పాయింట్ల తేడాతోనూ, అదే గ్రూప్‌లోని చిత్తూరు బాలికల జట్టు శ్రీకాకుళం బాలికల జట్టును 14/3 పాయింట్ల తేడాతో ఓడించింది. క్వార్టర్ ఫైనల్‌లో తూర్పుగోదావరి బాలుర జట్టు చిత్తూరు జట్టును 27/3 తేడాతో ఓడించి సెమీ ఫైనల్‌కి చేరుకుంది. అనంతపురం బాలికల జట్టుపై తూర్పుగోదావరి బాలికల జట్టు 50/38 పాయింట్ల తేడాతో విజయం సాధించి సెమీ ఫైనల్‌కి చేరుకుంది. పోటీలను క్రీడాకారులు, విద్యార్థులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. అలాగే రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలను మాంటిస్సోరీ స్కూల్ అధినేతలు ఎంఎస్ వాసు, ఎం రాంప్రసాద్ ఏర్పాటు చేశారు.

సీజ్ చేసిన బియ్యాన్ని అమ్మిన వ్యక్తిపై కేసు

కాళ్ల: విజిలెన్స్ దాడుల్లో సీజ్ చేసిన బియ్యాన్ని అమ్మిన వ్యక్తిపై కాళ్ల పోలీస్‌స్టేషన్లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జక్కరంలో 2021 నవంబర్‌లో రేషన్ షాపుపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 3,255 కేజీల బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ బియ్యాన్ని కోపల్లె రేషన్ షాప్ నంబర్ 32 నిర్వాహకుడు ఓలిపల్లి సురేష్‌కు విజిలెన్స్, రెవెన్యూ అధికారులు అప్పగించారు. అయితే ప్రస్తుతం ఆ బియ్యం తనిఖీ నిమిత్తం అధికారులు వెళ్లగా అందులో 1,455 కేజీల బియ్యాన్ని సురేష్ రూ.12లకు బయట విక్రయించినట్లు గుర్తించారు. దీనిపై కాళ్ల తహసీల్దార్ టీవీ కృష్ణారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సురేష్‌పై ఎస్సై ఏజీఎస్ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి ప్రాణం బలిగొన్న ఈత సరదా

యలమంచిలి: ప్రమాదవశాత్తు యలమంచిలి వద్ద వశిష్ట గోదావరి నదిలో పడి బుధవారం గల్లంతైన యువకుడు మైలాబత్తుల జయప్రసాద్ (19) మృతదేహం గురువారం యలమంచిలి పుష్కరాల రేవు సమీపంలో లభ్యమైంది. ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది మృతదేహాన్ని పైకి తీసి శవ పంచనామా, పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఆర్యపేటలో విషాదఛాయలు

వేసవి తాపం దృష్ట్యా సరదాగ స్నేహితులతో గోదావరి స్నానానికి వెళ్లి మృత్యువాతపడిన జయప్రసాద్ మరణంతో అతని స్వగ్రామం ఆర్యపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. జయప్రసాద్ తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉన్నారు. తండ్రి కరుణప్రసాద్ ఖతర్ దేశంలో, తల్లి శాంతకుమారి కువైట్‌లో ఉన్నారు. వీరికి ముగ్గురు సంతానం కాగా, వారిలో జయప్రసాద్ రెండో సంతానం. జయప్రసాద్ పాలకొల్లులో ఒక ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. వేసవి సెలవులు కావడంతో పాలకొల్లు నుంచి వచ్చిన తోటి స్నేహితులతో కలసి జయప్రసాద్ బుధవారం దిండి రిసార్ట్స్‌కు వెళ్లాడు. అక్కడ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టాలనుకున్నారు. అయితే డబ్బులు చెల్లించి స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టడం కంటే యలమంచిలి పుష్కరాల రేవులో అయితే బాగుంటుందని భావించి వెనక్కివచ్చారు. యలమంచిలి పుష్కరాల రేవులో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగి గల్లంతయ్యాడు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే జయప్రసాద్ అకాలమరణం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతోపాటు గ్రామస్తులను కలచివేసింది. గల్ఫ్ దేశాల నుంచి వచ్చిన తల్లిదండ్రులు కుమారుడి మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా రోదించారు.

క్లుప్తంగా

ఉమా చంద్రశేఖర్ స్వామికి పూజలు



ఉమా చంద్రశేఖర్ స్వామి

తాడేపల్లిగూడెం (టీఓసీ): వాసవిలోని ఉమా చంద్రశేఖర్ స్వామి వారికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. తొలుత విఘ్నేశ్వర పూజ, మహాన్యాసం, చంద్రశేఖర్‌స్వామివారికి పంచామృతాలతో ఫలరాసాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకాలు, విశేష అలంకరణలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నున్న బాలా త్రిపుర సుందరరావు, ఆర్యవైశ్య పెద్దలు పేరూరి కాశయ్య, మండవల్లి చెన్నా నాగేంద్రరావు, భక్తులు పాల్గొన్నారు.

సోమేశ్వరునికి మామిడి పండ్ల అలంకరణ



ప్రత్యేకాలంకరణలో సోమేశ్వరస్వామి

సాక్షి, భీమవరం: స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో వైశాఖ మాస మాస శివరాత్రి సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు వెలివెల రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృతాలతో మహన్యాస అభిషేకం చేశారు. అనంతరం సుమారు 500 మామిడ పండ్లతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

కోలాట ప్రదర్శన



ఉండిలో కోలాటం నిర్వహిస్తున్న దృశ్యం

ఉండి: స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద టీటీడీ దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోలాటం నిర్వహించారు. హనుమద్ జయంత్యుత్సవ కార్యక్రమాల్లో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పులూరు ఎంపీటీసీ సభ్యుడు, కోలాట నిర్వాహకుడు నిమ్మల కేశవకుమార్ తెలిపారు. హనుమద్ జయంతి ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24న ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

మాజీ ఎంపీటీసీ సభ్యురాలి మృతి

వీరవాసరం: మండలంలోని రాయకుదురు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కడలి సత్యనారాయణమ్మ (67) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బెంగళూరులో ఉంటున్న ఆమెకు స్వల్ప అస్వస్థతగా ఉండడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారని కుటుంబ సభ్యులు తెలిపారు. నారాయణమ్మ గతంలో రాయకుదురు -2 ఎంపీటీసీ సభ్యురాలిగా, అలాగే ఏఎంసీ డైరెక్టర్ గా పని చేశారు. ఈమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నారాయణమ్మ మృతిపై ప్రముఖులు సంతాపం తెలిపారు.

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

పోడూరు: వెటర్నరీ అసిస్టెంట్స్ సర్జన్స్ వీఏఎస్)జిల్లా కార్యవర్గం అధ్యక్షునిగా పోడూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్ ఎన్నికయ్యారు. భీమవరంలోని జిల్లా జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సిద్ధాపురం వీఏఎస్ డాక్టర్ భార్గవి సత్య, ఉపాధ్యక్షులుగా ఆలమూరు వీఏఎస్ డాక్టర్ రవికాంత్, సహాయ కార్యదర్శిగా మొగల్లు వీఏఎస్ డాక్టర్ ప్రియాంక రాబర్ట్స్, కోశాధికారిగా దగ్గులూరు వీఏఎస్ డాక్టర్ వర ప్రసాద్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని పశువైద్యులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఏసీలు, కూలర్లకు పెరిగిన గిరాకీ

- వడగాడ్పులతో బెంబేలెత్తుతున్న జనం
- షాపుల వద్ద క్యూలు కడుతున్న వైనం
- పెద్ద షోరూమ్‌లలో రోజుకు 40 నుంచి 60 ఏసీల విక్రయాలు



గూడెంలో ఒక షోరూం వద్ద పలు కంపెనీల ఏసీలు, కూలర్లు

పెంటపాడు: భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో వేడి తాపానికి తట్టుకోలేక జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే వేడిగాలులు మొదలవుతున్నాయి. ఇంట్లో ఫ్యాన్లు వేసుకున్నా వేడిగాలులు తగ్గడం లేదు. దీంతో తప్పనిసరై సాధారణ, మధ్యతరగతి ప్రజలు ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. వాటిని కొనుగోలు చేసేందుకు షోరూమ్‌లకు క్యూ కడుతున్నారు.

రోహిణి కార్తె రాకముందే..

రోహిణి కార్తె రాకముందే తాడేపల్లిగూడెం పట్టణంలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలు నమోదవడం పట్టణ ప్రజలను వణికిస్తోంది. గత బుధవారం అత్యధికంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడంతో జనం ఉక్కపోత, వడగాలులకు తాళలేక అల్లాడిపోయారు. ఒక్కసారిగా ఏసీలు, కూలర్ల కోసం ప్రజల డిమాండ్ పెరగడంతో షాపుల యజమానులు అదును చూసి రేట్లు పెంచేస్తున్నారు. స్టాక్ లేదని చెబుతూ అధిక రేట్లకు విక్రయించేందుకు విక్రయిస్తున్నారు. పట్టణంలో పెద్ద షోరూమ్‌లు 4, చిన్నవి 10కి పైగా ఉన్నాయి. పెద్ద షోరూమ్‌లలో రోజుకు 40 నుంచి 60 ఏసీలు వివిధ కంపెనీలవి అమ్ముడవుతున్నాయి. దీనిని బట్టే ఎండ వేడిమికి జనం ఎంతగా బెంబేలెత్తిపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల మొదటి వారంలో పట్టణంలోని అన్ని షోరూంలలో కలిపి 100 నుంచి 120 ఏసీలు మాత్రమే విక్రయించారు. ప్రస్తుతం ఆ సంఖ్య 500 నుంచి 600కి పైగా చేరడం గమనార్హం. సులభ వాయిదాల రూపంలో చెల్లించే వెసులుబాటు కూడా ఉండటంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు ఏసీలను విరివిగా కొనుగోలు చేస్తున్నారు. మరోపక్క ఒకేసారి కొనుగోళ్లు పెరగడంతో వాటిని బిగించేందుకు సరిపడునంతమంది టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో షోరూమ్‌ల యజమానులు తలలు పట్టుకుంటున్నారు.

పెరిగిన ఏసీల వినియోగం



తాడేపల్లిగూడెం పట్టణంతో పాటు జిల్లాలోని అన్ని ఏసీ షోరూమ్‌లలో రద్దీ ఉంది. జనం వారి ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఏసీలు, కూలర్లు కొనుగోలు చేస్తున్నారు. సులభ వాయిదాల పద్ధతి అందుబాటులో ఉండటంతో ఎక్కువమంది అటువైపు మొగ్గు చూపుతున్నారు.

– టి.కృష్ణకుమార్, షోరూమ్ యజమాని

21న సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం

తాడేపల్లిగూడెం (టీఓసీ): బీవీఆర్ కళాకేంద్రంలో ఈ నెల 21 ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు నెలవారీ సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం, ట్రాక్ సింగింగ్‌లు నిర్వహించనున్నట్టు సభాధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు తెలిపారు. గౌరవ పురస్కార్ గ్రహీత గట్టిం మాణిక్యాలరావుకు, కళా సత్కారం హిందీ విద్వాన్ అనుపోజు రమేష్, ఆర్థిక సత్కారం ప్రముఖ సినీ నటులు లవకుశ సుబ్రహ్మణంలకు నిర్వహిస్తారని వెల్లడించారు. అతిథులు, పుర ప్రముఖులు, కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మాధవరం, జగన్నాథపురం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అతివల ఆర్థికాభివృద్ధికే మహిళా మార్టులు

మెప్మా ఎండీ విజయలక్ష్మి



మాట్లాడుతున్న మెప్మా ఎండీ విజయలక్ష్మి



సమావేశానికి హాజరైన మెప్మా సిబ్బంది, ఆర్పీలు

తాడేపల్లిగూడెం అర్బన్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా మార్టులను ఏర్పాటు చేస్తున్నారని మెప్మా ఎండీ విజయలక్ష్మి తెలిపారు. గురువారం తాడేపల్లిగూడెంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా మార్టుల ఏర్పాటుకు సంఘ సభ్యులే భాగస్వాములని చెప్పారు. ప్రతి సభ్యురాలూ రూ.150 పెట్టుబడి పెట్టడం ద్వారా మహిళా మార్టులు ఏర్పాటవుతాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పెద్ద ఎత్తున స్థాపించామని, అవి దిగ్విజయంగా కొనసాగుతున్నాయని చెప్పారు. తాడేపల్లిగూడెం పట్టణంలో మహిళా మార్టును ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, పట్టణంలోని పలు ప్రాంతాలను కూడా పరిశీలించామని తెలిపారు.

జూలైలో పూర్తిస్థాయిలో టిడ్కో ఇళ్ల పంపిణీ..

ఏపీ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ప్లాట్ల తాళం చెవులతో సహా అందజేశారని విజయలక్ష్మి చెప్పారు. ఇంకా మరికొందరికి అందజేయాల్సి ఉందని తెలిపారు. వాటిని ఈ ఏడాది జూలైలో పూర్తిస్థాయిలో అందజేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. 60 ఏళ్ల వయసు దాటిన వారికి బ్యాంకు నిబంధనల కారణంగా రుణాలు ఇచ్చేందుకు నిరాకరించడం వల్ల పలువురు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు బ్యాంకర్లతో చర్చలు నిర్వహించి అందరికీ ఇళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. వీటితో పాటు అర్హులైన పేదలందరికీ సొంతిళ్లు కల్పించేందుకు జగన్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల పట్టణ అధ్యక్షురాలు బోశం రామలక్ష్మి, మెప్మా పీడీ ఇమాన్యుల్, డీసీవో జగదీష్, జిల్లా కోఆర్డినేటర్ మహాలక్ష్మి, పట్టణ సీఎంఎం శ్రీనివాస్, పీఓ రాజేశ్వరి, వెంకాయమ్మ, శ్రీకాంత్, డ్వాక్రా సంఘాల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం రోటరీ కృషి



రోటరీ గవర్నర్‌ను అభినందిస్తున్న రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు

తణుకు టౌన్: పోలియో రహిత సమాజం రోటరీ ఇంటర్నేషనల్ కృషి చేస్తున్నట్లు రోటరీ జిల్లా గవర్నర్ ఏకేఎస్‌సీ భాస్కరరావు చెప్పారు. గురువారం తణుకు యువజనోత్సవాల ముగింపు సందర్భంగా తణుకు రోటరీ క్లబ్ ఆధ్వరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు బసవ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో తణుకు రోటరీ క్లబ్ అందించిన సేవలు అభినందనీయమని చెప్పారు. తణుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ముఖ్య దాతగా నిలిచిన రొటేరియన్ మల్లిన రామచంద్రరావును ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా రోటరీ యువజనోత్సవాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి జీ సుధాకర్, రోటరీ సభ్యులు డాక్టర్ వీ వెంకటరాజు, డాక్టర్ సత్యనారాయణ రాజు, అక్కిన కాశీ, జేఎస్ సుబ్రహ్మణ్యం, నందిగం సుధాకర్, మల్లిన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పనులు కల్పించడం హర్షణీయం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బాబూరావు, సోమరాజు

తాడేపల్లిగూడెం రూరల్: నందమూరు గ్రామంలోని కూలీలకు ఉపాధి కల్పించడం హర్షణీయమని రైతు సంఘం జిల్లా నాయకుడు చింతకాయల బాబూరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు అన్నారు. గురువారం మండలంలోని నందమూరు గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబూరావు, సోమరాజులు మాట్లాడుతూ వీలైనన్ని ఎక్కువ పనిదినాలు కల్పించాలని, రూ.600లు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు పూటల మస్టర్ విధానాన్ని ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాస్, కొప్పిశెట్టి హరికృష్ణ, ఆరుగొల్లు సత్యనారాయణరెడ్డి, వీరెల్లి పోతురాజు, ఆరుగొల్లు అప్పారావు, పర్వతం గణపతి, వెల్లుర్తి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన అవసరం



తాడేపల్లిగూడెం శాఖా గ్రంథాలయంలో యోగాసనం వేసిన విద్యార్థిని



అత్తిలి శాఖా గ్రంథాలలయంలో వేసవి శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు



తణుకు మహిళా గ్రంథాలయంలో కమ్యూనికేషన్ స్కిల్స్ వివరిస్తున్న ట్రైనర్

తాడేపల్లిగూడెం (టీఓసీ): చిన్ననాటి నుంచే యోగాపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పీఈటీ బడుగు చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ విజ్ఞాన తరగతుల్లో భాగంగా గురువారం విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు. యోగా ప్రక్రియ, ప్రాణాయామం, ఆసనాలు వేయడం నేర్పించారు. విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులైన ప్రత్తి వీరాస్వామి, ఎస్.సాల్మన్‌రాజు, మహాశివభట్టు లక్ష్మణరాజు గరికిపాటి బాపయ్య శర్మ, పీజీ విద్యార్థి ఎస్.కొండలరావు, వెంకటేశ్వరరావు తదితరులు వివిధ పాఠ్యాంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరాలు

అత్తిలి: వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా అత్తిలి శాఖా గ్రంథాలయలో గురువారం సౌర కుటుంబం, చలనాలు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయుడు జి.గణపతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు డేవిడ్‌రాజు ఇంగ్లిషు విద్య అమలు, దాని ప్రాధాన్యతపై వివరించారు. కె కోమలి, గంధం శేషవేంద్రరావు, ఎం శ్రీదేవి, వి.లక్ష్మణరావు, గ్రంథపాలకుడు డి.కృష్ణారావు పాల్గొన్నారు. ఆరవల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కాగితాలతో బొమ్మలు తయారు చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయాధికారి సత్తి శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ

తణుకు టౌన్: పట్టణంలోని మహిళా గ్రంథాలయంలో నీతి కథలు చెప్పించడం, కథలు చదవడం, భగవద్గీత శ్లోకాలను నేర్పించడంతో పాటు మోటివేటర్ చీర్ల గీతిక విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, మెమొరీ గేమ్స్, జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన కలిప్పించారు. రీసోర్సు పర్సన్ జె.అలకనంద, గ్రంథాలయాధికారి ఎస్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు. గురువారం తణుకు రూరల్ మండలం వేల్పూరు జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఏఈ కేఆర్ చక్రధరరావు, తెలుగు పండిట్ సీహెచ్ సీతారామాంజనేయులు, సీహెచ్ బసవేశ్వరరావు, ఎల్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ చిత్రపటం దహనం



తణుకులో బీజేపీ ఎంపీ చిత్రపటాన్ని దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

తణుకు: క్రీడాకారులైన లెజ్లర్లపై లైగికంగా వేధిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ డిమాండ్ చేశారు. గురువారం తణుకు నరేంద్ర సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీజేపీ ఎంపీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్న బీజేపీ ఎంపీపై విచారణ చేసి అరెస్టు చేయాలన్నారు. గత 25 రోజులుగా ఢిల్లీ కేంద్రంగా ఆందోళన చేస్తోన్న క్రీడాకారులకు న్యాయం చేయకపోగా, మోదీ ప్రభుత్వం వారిపై సాగిస్తున్న జులుం హేయమైందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కామన మునిస్వామి, ఎస్.ఆదినారాయణబాబు, కొత్తపల్లి అయ్యప్ప, ఎస్.అనంతలక్ష్మి, నేలపాటి మరియన్న, యు.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

ఉండి: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఉండి పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బంది కొరతను తీర్చేందుకు త్వరలోనే నియామకాలు జరుగుతాయని తెలిపారు.

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎస్సీల ఐక్యత, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు కోరారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో గురువారం నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో మంగరాజు మాట్లాడారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంట్‌కు పంపినట్టు చెప్పారు. కేంద్రం వెంటనే దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫోటోను భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని, జానాభా పెరిగిన నేపథ్యంలో ఎస్సీ శాతాన్ని 22 వరకు, ఎస్టీ శాతాన్ని 10 శాతం వరకు పెంచాలని కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవం రోజున అంబేడ్కర్ ఫొటో పెట్టి జెండా వందనం చేయాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అత్యాచారా నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా చూడాలని, రాజ్య సభ, శాసన సభల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఢిల్లీలో నిర్మిస్తోన్న పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని కోరారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. చెన్నయ్య, ఎం.నాగేశ్వరరావు, కె.రాజారావు, బి.మోహన్, బి.సందీప్, సునీల్, సీహెచ్ గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి రూ.600 ఇవ్వాలి



అత్తిలిలో కూలీలతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

అత్తిలి: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ. 600లు చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులను గురువారం పని ప్రదేశంలో కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రెండు పూటల పని విధానం, నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం వల్ల కూలీలు నానా అగచాట్లుకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు 200 రోజుల పనిదినాలు, రూ.600 కనీస వేతనంతో పాటు బడ్జెట్‌లో ఈ పథకానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరుణ, బి అప్పన్న, సీపీఎం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సాక్షి, భీమవరం: స్థానిక 132/33 కెవి ఈహెచ్‌టీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం 19వ తేది శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భీమవరం రూరల్, భీమవరం టౌన్, పాలకోడేరు, వీరవాసరం మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విశాఖ యాత్రకు ప్రత్యేక బస్సులు

నరసాపురం: వేసవిలో ఆహ్లాదకరంగా విహార యాత్ర చేసేందుకు వీలుగా ప్రతి శనివారం నరసాపురం డిపో నుంచి విశాఖపట్నానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి చెప్పారు. ఉదయం 9 గంటలకు నరసాపురం బస్ స్టేషన్ నుంచి బస్సు బయలుదేరుతుందన్నారు. సింహాచలం, కైలాసగిరి, హుడా పార్కు, నేవీ మ్యూజియం, సబ్‌మెరైన్‌బీచ్, ఆర్కేబీచ్, కాళీ టెంపుల్ ఇలా 7 ప్రదేశాలను సందర్శించేలా ఏర్పాటు చేశామన్నారు.

దువ్వలో ఫ్యామిలీ ఫిజీషియన్

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని దువ్వ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కెఎం రత్న కిషోర్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 14 రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేసి 105 రకాల మందులను ఉచితంగా అందజేసినట్లు వైద్యాధికారి రత్నకిషోర్ తెలిపారు. కుటుంబంలోని సభ్యులందరికీ అందిరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సాధారణ వ్యాధులతో పాటు గుండె, కాలేయం, థైరాయిడ్, మానశిక రుగ్మతలు వంటి వాటికి శిబిరం వద్దనే ప్రభుత్వ వైద్యులు, 104 వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. దువ్వ గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాన్ని ఎంపీడీవో టీఎస్ మూర్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ఎం ప్రమోదిని కుమారి, సూపర్ వైజర్ సీహెచ్ వెంకటలక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ ఏ శ్రీరామమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ గాయిత్రిరాణి, ఆరోగ్య సహాయకులు ఎంపీ వెంకట్రావు, ఏఎన్ఎంలు రాట్నాలమ్మ, ఝాన్సీరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాజులమ్మ జాతర

నరసాపురం రూరల్: మండలంలోని తెలగంశెట్టివారి మెరకలోఉన్న జాజులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16న ప్రారంభమైన అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ముగింపు వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆలయం వద్ద అఖండ అన్న సమారాధనను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పాలకోడేరు: వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. గొరగనముడి పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఎన్ఆర్‌ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి వడదెబ్బ వల్ల కలిగే ఇబ్బందులపై, ఓఆర్ఎస్ ప్యాకెట్ల ప్రాముఖ్యతపై, ఆరోగ్య భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గొరగనముడి వైద్య సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు అందించారు.